నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
బుధవారం | జనవరి 03, 2024 | www.navatelangana.com

కాంప్లెక్స్ హెచ్‌ఎమ్‌కు సన్మానం


కాంప్లెక్స్ హెచ్‌ఎంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జుక్కల్

తెలంగాణ మండల టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం వై. శ్రీనివాస్‌ను సన్మానంచారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్‌ఎంగా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ జుక్కల్ మండలంలోని కౌలాస్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ కాంప్లెక్స్ హెచ్‌ఎంగా అదనపు బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అంతకు ముందు మండల టీటీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కే. సాయిలు, మండల టీటీయూ సంఘం కార్యదర్శి ఎస్ కే .ఉమర్, రమేష్ తదితరులు శాలువా పుష్పగుచ్ఛం అందించి కాంప్లెక్స్ హెచ్‌ఎంను సన్మానించారు.

నాలుగో రోజు 1,36,382 దరఖాస్తులు

నవతెలంగాణ-నిజామాబాద్/కామారెడ్డి

రెండు రోజుల సెలవుల అనంతరం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ మంగళవారం పున:ప్రారంభమైంది. దరఖాస్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం 89,058 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. నాలుగు రోజులకు గాను 2,85,891 దరఖాస్తులు వచ్చాయి. ఇక కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మంగళవారం 47324 దరఖాస్తులు రాగా.. నాలుగు రోజులకు గాను 1,54,586 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. కామారెడ్డి డివిజన్ నుండి 77,172, ఎల్లారెడ్డి డివిజన్ నుండి 24,522, బాన్సువాడ డివిజన్ నుండి 52,892, దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

రేపే అవిశ్వాస పరీక్ష

- ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్‌పై ఫిర్యాదు చేసిన 24 మంది కౌన్సిలర్‌లు
- కొనసాగుతున్న చర్చోపచర్చలు
- ప్రత్యేక క్యాంప్‌నకు తరలివెళ్లిన పలువురు కౌన్సిలర్‌లు

నవతెలంగాణ-ఆర్మూర్



ఆర్మూర్ మున్సిపల్‌లో కౌన్సిలర్‌ల మధ్య వివాదాలు చిలికిచిలికి గాలివానలాగా మారి అవిశ్వాస తీర్మానానికి దారితీసింది. రెండేండ్ల క్రితమే పెట్టేందుకు ప్రయత్నించగా.. అప్పటి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సముదాయించారు. తాజాగా గతేడాది ఎన్నికల సమయంలో డిసెంబర్ 12వ తేదీనా 24 మంది కౌన్సిలర్‌లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి చైర్ పర్సన్‌పై అవిశ్వాసం పెట్టాలని వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో రేపు (గురువారం) అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టనున్నారు.

గత నాలుగు సంవత్సరాల నుంచి..

ఆర్మూర్ పట్టణంతో పాటు పెర్కిట్, మామిడిపల్లిలను కలుపుకొని మొత్తం 36 మంది కౌన్సిలర్లున్నారు. ఏడుగురు కౌన్సిలర్‌లు బీజేపీ నుంచి గెలుపొందగా.. అనంతరం వారిలో నుంచి ఇద్దరు బీఆర్ఎస్‌లో చేరారు. 24, 26, 27, 30 వార్డులలో గెలిచిన నలుగురు స్వతంత్ర అభ్యర్థులు సైతం బిఆర్ఎస్‌లో చేరారు. మెజారిటీ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ గెలవడంతో చైర్‌పర్సన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పండిత్ వినీత బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత పాలన మొత్తం వారి కుటుంబ సభ్యుల చేతుల్లోకి వెళ్లిపోయిందని కౌన్సిలర్‌లు ఆరోపిస్తూ వస్తున్నారు. రెండున్నరేండ్ల క్రితమే బిఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ అప్పటి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వద్దకు వెళ్లగా వద్దని నచ్చజెప్పి పంపించారు. అప్పటి నుండి ఇప్పటివరకు చైర్మన్‌కు, బిఆర్ఎస్ కౌన్సిలర్లకు మధ్య వాటాల పంపిణీలో తేడాలు రావడం కౌన్సిలర్ల భర్తలు మున్సిపల్ ఛాంబర్‌లోనే వాగ్వాదానికి దిగిన సందర్భాలు మాయని మచ్చలా మిగిలాయి. తమ వార్డులలో చేసే పనులకు నేరుగా కమీషన్లు తీసుకోవడం మున్సిపల్‌లో ఔట్సోర్సింగ్‌లో జరిగిన నియామకాల్లో భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపించాయి. ట్రాక్టర్ల ఆటోల కొనుగోనుల్లో సైతం అవకతవకలు జరిగినట్టు కౌన్సిలర్‌లు ఆరోపించడంతో అప్పట్లో తీవ్ర సంచలనం రేపింది. తాజాగా ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు ఇచ్చి చైర్మన్ డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. నాలుగు సంవత్సరాల క్రితం ఐదు లక్షలతో మున్సిపల్ ఆఫీసుకు రిపేరు చేయగా, మళ్లీ ఆరు నెలల క్రితమే పది లక్షలతో మరోసారి వాస్తు పేరుతో రిపేరు చేయడం పై కౌన్సిలర్లు మండిపడ్డారు. ఇదిలా ఉండగా అవిశ్వాసానికి సపోర్టు చేసేవారికి ప్యాకేజ్ ఇస్తామంటూ బిఆర్ఎస్ కౌన్సిలర్లతో ఆశావాహులు చర్చలు జరిపినట్టు సమాచారం.

స్వపక్షంలో విపక్షం

చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ వర్గంతో పాటు వ్యతిరేకవర్గం కౌన్సిలర్లు క్యాంపు శిబిరాలకు తరలి వెళ్లినట్టు సమాచారం. స్వపక్షంలోనే విపక్షం అన్నట్టు సొంత ఇంట్లో రగులుతున్న మంటపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. మున్సిపల్‌లో 36 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో కొందరు 8 మంది చైర్పర్సన్ శిబిరంలో 8 మంది ఉండగా వ్యతిరేకవర్గం కౌన్సిలర్లు 20 మంది అవిశ్వాసం ప్రకటించి క్యాంప్ శిబిరాల్లో ఉండగా మరో ఇద్దరు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన సమావేశం రోజు నిర్ణయం ప్రకటిస్తామని చెబుతున్నట్లు తెలుస్తుంది. ఇరువర్గాల వారు క్యాంపు శిబిరాలలో నిర్ణయిస్తూ తమకు మెజారిటీ కౌన్సిలర్లు ఉన్నట్లు పైకి దీమా వ్యక్తం చేస్తున్నారు.

క్యాంపులకు తరలిన కౌన్సలర్‌లు

24 మంది అసమ్మతి నేతలు ప్రవేశపెట్టిన అవిశ్వాసంలో ప్రస్తుతం 20 మంది ఉన్నట్లు తెలుస్తోంది. బిజెపి పార్టీ కౌన్సిలర్లు ఐదుగురు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నా కౌన్సిలర్ కొంతం మంజుల మురళితో కలిసి ఈ ఆరుగురు అవిశ్వాస తీర్మానం వీగిపోవడానికి.. లేక నెగ్గడానికి కీలకంగా మారారు. అవిశ్వాసం ఎదుర్కొంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వినీత భర్త పవన్, మరిది ప్రేమ్ కలిసి పదిమంది మద్దతు దారులతో క్యాంపును నడిపిస్తున్నట్లు తెలిసింది. రేపటి అవిశ్వాస పరీక్షకు కమలం కౌన్సిలర్‌లది ప్రధాన పాత్ర కానుంది. అయితే తమ తమ వార్డులలో అభివృద్ధి కుంట పడుతుందని ఎన్నోసార్లు సమావేశాలను బహిష్కరించిన వారు ప్రస్తుతం ఎటువైపు ఉంటారో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. మండలంలోని ఇస్సపల్లి గ్రామంలో గతేడాది జనవరి 22న ఎంపీ ధర్మపురి అరవింద్‌పై దాడి ఘటనలో మున్సిపల్ చైర్ పర్సన్ మరిది ఉన్న వీడియో అప్పట్లో బీజేపీ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బిజెపికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ల మద్దతు అవిశ్వాసాన్ని గట్టెక్కిస్తుందా విగిపోయేల చేస్తుందా అనే విషయాన్ని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. వీరు అవిశ్వాసానికి మద్దతు ఇస్తారా అవిశ్వాసం వీగిపోయేందుకు సమావేశానికి గైర్హాజరు అవుతారా అన్న విషయం ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అవిశ్వాసం వీగేనా..? నెగ్గేనా అంటూ స్థానికంగా చర్చనీయాంశం అవుతుంది.

ఏది ఏమైనప్పటికీ 13 నెలల పాలన కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేసుకునే వారికే మున్సిపల్ చైర్ పర్సన్ సీటు దక్కేలా కనిపిస్తుండటం గమనార్హం. మద్దతు కోసం పలువురు కౌన్సిలర్‌లు రెండు నుంచి మూడు లక్షల డిమాండ్ చేస్తున్నట్టు వినికిడి.

కలెక్టర్ ఆదేశానుసారం..
ప్రసాద్ చౌహన్, మున్సిపల్ కమిషనర్. ఆర్మూర్

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ ఆదేశానుసారం గురువారం మున్సిపల్ చైర్మన్‌పై బలనిరూపణ చేపట్టనున్నాం. అవిశ్వాసం నెగ్గితే.. కౌన్సిలర్‌ల మద్దతుతో కొత్త చైర్మన్‌ను ఎన్నుకుంటాము. వీగితే పాత చైర్మన్ కొనసాగుతారు.


మోర్తాడ్‌లోని పెట్రోల్ బంకులో బారులు తీరిన వాహనదారులు

బంకుల ఎదుట బారులు

- డ్రైవర్‌ల సమ్మె ఎఫెక్ట్‌తో పెట్రోల్, డీజిల్ దొరకబోదని ప్రచారంతో బారులు

నవతెలంగాణ-మోర్తాడ్/నవీపేట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మోటార్ వాహన చట్టం సవరణతో 'హిట్ అండ్ రన్' కేసులో డ్రైవర్‌లపై కఠిన శిక్షలు అమలు చేయడాన్ని నిరసిస్తూ ట్రక్కు డ్రైవర్‌లు మూడు రోజులుగా సమ్మె చేపట్టగా.. మంగళవారం నుంచి పెట్రో ట్యాంకర్ డ్రైవర్‌లు సైతం సమ్మెలో పాల్గొన్నారు. దీంతో పెట్రోల్, డీజిల్ దొరకదనే ప్రచారం కావడంతో పలువురు మంగళవారం పెట్రోల్ బంకులు తరలివెళ్లి బారులు తీరారు. పలు చోట్ల నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చిన ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో పెద్దఎత్తున బంకులకు తరలివెళ్లారు. డ్రైవర్‌లు సమ్మె విరమించారని సమాచారం అందినా.. రాత్రి వరకు సైతం పెట్రోల్, డీజిల్ కోసం అన్ని బంకుల వద్ద వాహనదారులు క్యూ కడుతూ కనిపించారు.


పోతంగల్ మండల కేంద్రంలో..


నిజామాబాద్ నగరంలోని వినాయకనగర్‌లో..


నవీపేట్‌లో డీజిల్ కోసం డబ్బాలతో బారులు తీరిన పలువురు



బస్సులో కిక్కిరిసి ఉండటంతో ఫుట్‌బోర్డు మీద ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ప్రయాణికులు

ప్రయాణం ప్రమాదకరం

- బస్సులో రద్దీతో.. ప్రమాదకరంగా ఫుట్‌బోర్డుపై ప్రయాణం

నవతెలంగాణ-పెద్దకొడప్ గల్

ఆర్టీసీ బస్సులో ప్రయాణం.. ప్రమాదకరంగా మారుతుంది. మహాలక్ష్మి పథకం అమలు చేసిన తర్వాత ప్రయాణికుల సంఖ్య పెరిగినా.. అందుకు తగ్గట్టు బస్సులను పెంచకపోవడంతో ఉన్న బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. చివరకు ఫుట్‌బోర్డు పై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. అదమరిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. బిచ్కుంద నుంచి పెద్దకొడప్ గల్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసి వెళ్తున్నాయి. ప్రతి బస్సులోనూ సుమారు 100 మంది వరకు ప్రయాణికులు ఉంటున్నారు.

మంగళవారం బాన్సువాడ డిపోకు చెందిన బస్సు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి బిచ్కుందకు తిరుగు వెళ్తుండగా.. బస్సులో అప్పటికే ప్రయాణికులు కిక్కిరిసి ఉన్నారు. పెద్దకొడప్‌గల్ వరకు బస్సు చేరుకోగా.. ఇక్కడి ప్రయాణి కులకు బస్సులో ఎక్కే అవకాశం లేక ఫుట్‌బోర్డు మీద ఇలా ప్రమాదకరంగా ప్రయాణించారు. ప్రయాణికులకు అనుగు ణంగా బస్సుల, ట్రిప్పుల సంఖ్య పెంచాలని డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

బయట కొన్న ఫాంలు చెల్లవు

- దరఖాస్తులు విక్రయిస్తే చర్యలు
- పలుచోట్ల ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-విలేకరులబృందం

ప్రజాపాలన దరఖాస్తులను మీ సేవా సెంటర్‌లలో, జిరాక్స్ దుకాణాల్లో విక్రయిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ హెచ్చరించారు. బయటకొనుగోలు చేసిన ఫాంలు చెల్లుబాటు కావని స్పష్టంచేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో మంగళవారం పర్యటించి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు.

మాచారెడ్డి : మండలంలోని బండ రామేశ్వరం పల్లి అక్కాపూర్ గ్రామాలలో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను అన్ని గ్రామాల ప్రజలకు సరిపడే విధంగా మండల ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని ప్రజాపాలన కార్యక్రమం జరుగుతున్న గ్రామాలలో ఎంపీడీవో మండల స్థాయి సిబ్బంది ప్రజలకు ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను అందజేస్తున్నారని ఎవరు కూడా మీ సేవ కేంద్రాలలో జిరాక్స్ సెంటర్లలో కొనుగోలు చేయవద్దని చెప్పారు. మీ సేవ కేంద్రాలలో జిరాక్స్ సెంటర్‌లలో అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలోని 13 గ్రామాలలో ప్రజా పాలన మొదటి రోజు నుండి నాలుగవ రోజు వరకు నాలుగవ రోజు వరకు 10324 దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించినట్లు మాచారెడ్డి ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మాచారెడ్డి తహసిల్దార్ శ్వేత, పాల్వంచ తహసిల్దార్ జయంత్ రెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

రామారెడ్డి : మండలంలోని కన్నాపూర్ తాండ, గొల్లపల్లి, కన్నాపూర్, రంగంపేట గ్రామాలలో మంగళవారం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణను జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, సర్పంచులు పాల లావణ్య మల్లేష్, చందర్ నాయక్, రాజనర్సు, శ్యామా గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. కన్నాపూర్ తండాలో దరఖాస్తుల స్వీకరణను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఏ సందేహం ఉన్న స్థానిక అధికారులను సంప్రదించాలని, రైతుబంధు, ఆసరా పింఛన్లు అందుతున్నవారు, ఆప్షన్ ఎంచుకోనవసరం లేదని సూచించారు. కొత్త రేషన్ కార్డులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రోజా, ఎంపీడీవో సవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు పూరించడంపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

దోమకొండ : దోమకొండ మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరనను కలెక్టర్ పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీఓ చిన్నరెడ్డి, ఎంపీవో తిరుపతి, తహసీల్దార్ సంజయ్ రావ్ , పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే.. పోలీస్ లక్ష్యం

- పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- జిల్లా ఎస్పీ, సిహెచ్ సింధు శర్మ, ఐపీఎస్

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న ఎస్పీ

ప్రజల ప్రయాణం సాఫీగా సాగడానికి రోడ్డుపై విధులు నిర్వహించే పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరిం చాలనీ జిల్లా ఎస్పీ సిహెచ్, సింధు శర్మ కోరారు. కామారెడ్డి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదారుల సౌకర్యం, రోడ్డు ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసినవని, ప్రతిఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. జిల్లాలో చాలా మంది వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని, అది చట్టరీత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. నెంబర్ ప్లేట్ పై అసభ్యకరమైన రాతలు రాయడం, నెంబర్ కనిపించకుండా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ పెట్టకపోవడం వలన నేరగాళ్లకు అవకాశం కల్పించిన వారమవుతామని ప్రజలు గుర్తించాల న్నారు. మైనర్లు వాహనాలు నడిపితే, సంబంధిత కుటుంబ పెద్దలపై కేసు నమోదు చేస్తామని స్పష్టంచేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తప్పించుకునే ప్రయత్నంలో మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటారన్నారు.

బ్యాంకు దోపిడీకి యత్నం

- సైరన్ మోగడంతో సిబ్బంది అప్రమత్తమై పోలీసుకుల సమాచారం
- ఎస్ఐ ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-ధర్పల్లి


బ్యాంక్ ఎదుట గూమిగూడిన ప్రజలు


బ్యాంక్ లోపలికి వెళ్తున్న ఎస్ఐ

మండలంలోని దుబ్బాకలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో దోపిడీకి ఓ దొంగ ప్రయత్నించి విఫలం చెందాడు. సైరన్ మోగడంతో బ్యాంకు సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ ఆధ్వర్యలో దుండగుడిని పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన ఆలూరి సంతోష్‌రెడ్డి అనే యువకుడు సోమవారం రాత్రి 11:55 సమయంలో దుబ్బాక గ్రామంలోని బ్యాంకు లోపలకు చొరబడి దొంగతనానికి ప్రయత్నించే సందర్భంలో బ్యాంకు సైరన్ మోగింది. సమీపంలోనే అద్దె ఇంట్లో నివాసముంటున్న బ్యాంకు మేనేజర్ రాజు అప్రమత్తమై వెంటనే బ్యాంకుకు చేరుకొని గమనించగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి యత్నిస్తున్నట్టు గమనించి వెంటనే ధర్పల్లి ఎస్ఐ వంశీ కృష్ణకు సమాచారం అందించారు. దీంతో వెంటనే స్పందించిన ఎస్ఐ అప్రమత్తమై తన బలగాలతో కేవలం కొన్ని నిమిషాలలో బ్యాంకు వద్దకు చేరుకొని దొంగను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అప్పటికే గ్రామంలో ఓ మహిళా మృతి చెందటంతో ప్రజలు మేలుకొని ఉండగా విషయం తెలుసుకున్న గ్రామస్థులు తండోపతండాలుగా బ్యాంకు వద్దకు చేరుకొని దొంగను పట్టుకునేందుకు ప్రయత్నించగా స్పందించిన ఎస్ఐ చాకచక్యంతో అసలు బ్యాంకులో ఎంతమంది దొంగలు చొరబడ్డారనే దానిపై లోపల ఉన్న దుండగుడితో మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో లోపల ఉన్న దొంగ తాము ఎనిమిది మందిమి ఉన్నామని, తనవెంట బీహార్ కు చెందిన వారు ఉన్నారని గ్రామస్తులకు, పోలీసులకు భయపెట్టించే విధంగా అలజడి సృష్టించేవిధంగా ప్రయత్నించాడు. వాడి ఆగడాలకు ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఎస్ఐ ముందుగా ఉన్నత అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎసిపి కిరణ్ కుమార్, బలగాలకు తీసుకోని ఘటనా స్థలానికి చేరుకొని చేరుకున్నారు. గ్రామస్తులకు పలు సూచనలు చేసి తమ బలగాలతో చాకచక్యంగా బ్యాంకు గేట్లు తలుపులను మేనేజర్ ద్వారా తీయించి చాకచక్యంగా దొంగను పట్టుకున్నారు. మిగతా వారెక్కడా అని ప్రశ్నించగా.. ఎవ్వరు లేరని తానే బుకాయించినట్లు తెలిపాడు. దీంతో గ్రామస్తులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. నిందితుడు ఇటీవల కొద్దీ నెలల క్రితం జైలు శిక్ష అనుభవించి వచ్చినట్లు తెలిసింది. చేడు వ్యసనాలకు అలవాటు పడి ఇంట్లో గొడవపడి దుబ్బాక గ్రామానికి వచ్చినట్లు తెలిసింది.

సమస్యలపై వచ్చిన దరఖాస్తులూ స్వీకరించాలి

- ప్రజాపాలన ఫాంల స్వీకరణ పరిశీలించిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ

నవతెలంగాణ-ఆర్మూర్


దరఖాస్తుల స్వీకరణ పరిశీలించి మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజా పాలన సభలలోని ప్రతి దరఖాస్తును స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలలో ప్రజల అందించే అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఖుద్వాన్పూర్, వన్నెల్(కె), మచ్చర్ల, పట్టణంలోని 14వ వార్డులో కొనసాగుతున్న ప్రజా పాలన సభలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రజల సౌలభ్యం కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారు. దరఖాస్తులను అందుబాటులో ఉంచారా, దరఖాస్తులు నింపేందుకు వాలంటీర్లు, సిబ్బంది ప్రజలకు సహకారం అందిస్తున్నారా, తాగునీరు, నీడ, కూర్చునేందుకు కుర్చీలు వంటి తగిన సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారనే వివరాల గురించి అధికారులను ఆరా తీశారు. దరఖాస్తుఫారంలో నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై కూడా ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా స్వీకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులు, రెవెన్యూ సంబంధిత అంశాలు, సి.సి రోడ్ల నిర్మాణాలు వంటి ఏ విషయంలోనైనా ప్రజలు ప్రజాపాలన సభలలో అధికారులకు అర్జీలు అందించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే ఐదు గ్యారెంటీలు కాకుండా ఇతర అంశాలపై వచ్చే దరఖాస్తుల వివరాలను ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు అందించాలని, వారు ఏయే పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాల వద్ద రసీదు ఫారంలో టిక్కులు పెట్టాలని తెలిపారు. దరఖాస్తులు అందించేందుకు వచ్చే ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వారికి సంతృప్తికర స్థాయిలో సేవలందించాలని హితవు పలికారు. ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలో సాఫీగా నిర్వహిస్తూ పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్ కుమార్, నోడల్ అధికారి జగన్నాథ చారి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
బుధవారం | జనవరి 03, 2024 | www.navatelangana.com

యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బోట్ల సాయన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో సంఘం అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సెక్రెటరీగా కట్ట భూమేష్, క్యాషియర్‌గా ముద్దు చిన్నయ్య, కార్యవర్గ సభ్యులుగా గొల్లన ప్రశాంత్, గొర్రె చిన్న రాములు, కర్మ పోతన్నను ఎన్నుకున్నారు. నూతన సంఘ కార్యవర్గం సభ్యులకు సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను వినియోగించుకోవాలి

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


దరఖాస్తులను స్వీకరిస్తున్న శ్రీనివాస్

కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను మండల ప్రజలు అందరు వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని తొర్లికొండ గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను తొర్లికొడ గ్రామ ప్రజలు కచ్చితంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు రవి, నర్సరెడ్డి, సాయిరెడ్డి, జై గంగారం, వినోద్, యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ అనుపాల్, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గైర్హాజరు అవుతున్న విద్యార్థులు మళ్ళీ బడిలోకి


తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

కొంతకాలంగా గైర్హాజరు అవుతున్న విద్యార్థుల ఇంటింటికి వెళ్లి, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి బడి మధ్యలో చదువు మాన్పించకూడదని తెలిపారు. పిల్లలను బాల కార్మికులుగా మార్చవద్దని బాలల హక్కులు, బాలల బంగారు భవిష్యత్తు గురించి వివరించి పిల్లలను మళ్లీ బడికి పంపించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూపన్‌పల్లి, నిజామాబాద్ రూరల్ మండలం, నిజామాబాద్ జిల్లా ఉపాధ్యాయులు బట్టు క్రిష్ణా రెడ్డి (తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్-నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు), రామ్ లక్ష్మణ్ అవగాహన కల్పించారు. చదువుతో వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి విద్యార్థులను తిరిగి పాఠశాలకు పంపించాలని తెలియజేశారు.

7న జ్యోతిరావు పూలే, కాన్షీరామ్ విగ్రహాల ఆవిష్కరణ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

జలాల్‌పూర్‌లో జ్యోతిరావు పూలే, కాన్షీరామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఈనెల 7న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేతుల మీదుగా చేపట్టనున్నట్టు అంబేద్కర్ యువజన సంఘం, పూలే కాన్షిరాం విగ్రహావిష్కరణ సంఘం నాయకులు మంగళవారం తెలిపారు.

జాలాల్‌పూర్ గ్రామంలో విప్లవోద్యమకారులు జ్యోతి రావు పూలే, మన్యవార్ కాన్షిరామ్ విగ్రహాలు జలాల్ పూర్ గ్రామ నడి ఒడ్డున ప్రతిష్ఠించి 11సంవత్సరాల క్రితం ఏర్పాటుచేశారని తెలిపారు. కొందరి స్వార్థపూరిత రాజకీయాల వల్ల ఆ విగ్రహాలు ఇప్పటివరకు ఆవిష్కరణకు నోచుకోలేదని పేర్కొన్నారు. విగ్రహాల ఆవిష్కరణ అనంతరం కరపత్రం ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జలాల్ పూర్ గ్రామ ముద్దుబిడ్డ, నిజామాబాద్ రూరల్ ఎంఎల్‌ఏ డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని ప్రముఖులు రాజు, నల్ల సూర్యప్రకాష్, మాస్టర్జీ, ఎం.ఏ. మాలిక్ రానున్నారని పేర్కొన్నారు. గ్రామస్తులు పెద్దఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

5న ఉచిత నాడి పరీక్షలు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

దేశి అమృత్ వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని బైపాస్ రోడ్ లో ఉన్న అశోక టౌన్‌షిప్‌లో ఈనెల 5న అశోక టౌన్‌షిప్ అధ్యక్షులు రవికుమార్ మంగళవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత నాడి పరీక్ష నిర్వహించి శారీరక మానసిక మొదలైన లక్షణాలను బట్టి తగిన హెర్బల్ చికిత్స సూచిస్తారని పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని పెర్కిట్ కు చెందిన పేద కార్మికురాలు మేరీ ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న శ్రీనివాసనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జంగం అశోక్ సతీమణి అనిత మంగళవారం పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె వెంట స్రవంతి, అలేఖ్య అభిన్య, జంగం అచ్యుత్ కుమార్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

ఆధునిక హంగులతో బ్యాంకు ప్రారంభం


బ్యాంకును ప్రారంభిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్ నగర్‌లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ని ఇటీవల ఆధునిక హంగులతో పునరుద్ధరణ చేశారు. పనులు పూర్తి కావడంతో మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతభవనంతో సుమారు 60 సంవత్సరాల నుండి లాభాలతో నడుస్తున్న ఈ శాఖను కోటి రూపాయల వ్యయంతో ఆధునికరించినట్లు చెప్పారు. కస్టమర్లకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిప్యూటీ చీఫ్ జనరల్ మేనేజర్ సూర్యకాంతి దాస్, రీజినల్ మేనేజర్ మన్యం శ్రీకాంత్, బ్రాంచ్ మేనేజర్ జి రాజేష్, జడ్పిటిసి దాసరి లావణ్య వెంకటేష్, వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్కు రాజేశ్వర్, ముప్కాల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఈ పి నారాయణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఒగ్గు కళాకారులతో ఎల్లమ్మ కథ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్‌లో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఒగ్గు కళాకారులు ఎల్లమ్మ కథలు చెప్పారు. బైరి రాజు కుమార్ ఒగ్గు కళాకారుల బృందం సభ్యులు మల్లన్న స్వామి ఆలయం ముందు ఎల్లమ్మ పట్నం వేసి కథ వినిపించారు. మల్లన్న స్వామి, భక్తులు గ్రామస్తులు ఒగ్గు కళాకారులు చెప్పిన ఎల్లమ్మ కథను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం మహిళలు ఎల్లమ్మకు ఒడి బియ్యం పోశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ముత్తెన్న, కార్యదర్శి రాజు, గణేష్, ముత్యం, అబ్బాస్, వినోద్, బోగన్న, మల్కన్న, గంగన్న, ప్రశాంత్, నితిన్, సాయి, దినేష్, సుబ్బు, నర్సయ్య సంఘ సభ్యులు, మల్లన్న దీక్ష స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



అన్ని రకాల దరఖాస్తులు స్వీకరించాలి


ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న డిపిఓ జయసుధ

- డిపిఓ జయసుధ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రజా పాలన గ్రామసభల్లో అన్ని రకాల దరఖాస్తులు స్వీకరించాలని డిపిఓ జయసుధ అన్నారు. మంగళవారం మండలంలోని కేసుపల్లిలో నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తులను డిపిఓ జయసుధ తనిఖీ చేసి సలహాలను సూచనలు ఇచ్చారు. తొర్లికొండ బ్రాహ్మణపల్లి, కేశ్పల్లి, మనోరాబాద్ గ్రామాలలో.మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహ జ్యోతి పథకం, చేయూత పథకం, గ్రామ సభలో ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ ఎం.ఎ. ఖలీమ్ స్వీకరించారు. దరఖాస్తు ఫారాలను మండల స్పెషల్ ఆఫీసర్ తిరుమల ప్రసాద్ రావు తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఎ ఖలిం, ఎంపిడివో బ్రహ్మ నందం, ఎస్. ఐ తిరుపతి ఎంపివో యూసుఫ్ ఖాన్, సర్పంచులు అక్కపత్రీ సురేష్, లతా దేవరాజ్, మైదం మహేశ్వర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ ,జూనియర్ అసిస్టెంట్ నవీన్, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరులో ప్రజాపాలన కార్యక్రమం

ఆర్మూర్: ప్రజాపాలన ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కల్లెం మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆలూర్ తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆరు గ్యారంటీలకోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గంగు, తహసీల్దార్ నరేష్, ఫారెస్ట్ ఆఫీసర్ సదాశివుడు, ఆర్మూర్ ఎస్ఐ గంగాధర్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ షఫీ, ఎంపీటీసీలు మోతె భోజకళ- చిన్నరెడ్డి, కుమ్మరి లక్ష్మి -మల్లేష్, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు, కో -ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజలింగం, ఏఈఓ వసుధం ఐకెపి సీసీ, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


ప్రజాపాలన నిర్వహిస్తున్న దృశ్యం

ప్రోటో కాల్ పాటించలేదని ప్రజాపాలన గ్రామసభను అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు

- రెండు గంటల పాటు వాయిదా పడ్డ గ్రామసభ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను స్థానిక బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలో వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఫోటో లేకపోవడం పట్ల అధికారులను ప్రశ్నించారు. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు లోలపు సుమన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంపీడీవో సంతోష్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి యోహాన్ లను, ఇతర అధికారులను నిలదీసి గ్రామసభను అడ్డుకున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి ప్రజాపాలన గ్రామ సభలో ప్రోటోకాల్ ప్రకారంగా మాజీ మంత్రి, ప్రస్తుత బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఫోటో లేకుండా కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఫోటో లేకుండా గ్రామసభలు ఎలా నిర్వహిస్తారని అధికారులను ప్రశ్నించారు. దీంతో అధికారులు వెంటనే స్పందించి రెండు గంటలు గ్రామ సభను వాయిదా వేశారు. అనంతరం ప్రోటో కాల్ ప్రకారం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, ఎంపీ అరవింద్ ఫోటోలతో పాటు ఇతర ప్రజా ప్రతినిధుల ఫోటోలతో కొత్త ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన తర్వాతనే గ్రామ సభను తిరిగి అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు గౌతమి, మండల విద్యాధికారి ఆంధ్రయ్య, ఇతర మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, సర్పంచ్ గడ్డం స్వామి, ఉప సర్పంచ్ పాలెపు చిన్న గంగారాం, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాక్లూర్: మండలంలోని చిన్నపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఆర్డీఓ పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను మంగళవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దరఖాస్తు తీసుకోబడుతుందని తెలిపారు. అన్ని వివరాలను దరఖాస్తు ఫారంలో నింపాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ క్రాంతి, స్థానిక సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ఎంపిటిసి సత్యనారాయణ ప్రజలు పాల్గొన్నారు.


మాక్లూర్: దరకాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీవో

ఆరు గ్యారంటీల దరఖాస్తులను 6 వరకు పూర్తి చేయాలి

- ఆర్మూర్ చిన్న బాలరాజ్

నవతెలంగాణ-ధర్పల్లి


మాట్లాడుతున్న చిన్న బాలరాజ్

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న 6 గ్యారంటీల దరఖాస్తులను ప్రజలు అధికార్లకు ఈనెల 6 వరకు అందరు అందించాలని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ తెలిపారు. మంగళవారం మండలంలోని దుబ్బాక గ్రామంలో అధికారులు చేపట్టి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ ప్రజలు తమకు కావలసిన పథకాలకు దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం ఈనెల 6 వరకు గడువు ఇచ్చినప్పటికీ, వాటిని తర్వాత ఇద్దామని ప్రజలు అలసత్వం వహించొద్దని అన్నారు. తర్వాత ఇద్దామని అనుకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల సమయం ఆసన్నమైందని, మల్లి ఎన్నికల కోడ్ వస్తే సంక్షేమ పథకాలకు ఆటంకం జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అలసత్వం వహించొద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మణ్, ఏవో ప్రవీణ్ కుమార్, సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ పిప్పెర ప్రతాప్ గౌడ్, ఎంపీసీ పెండ గంగాధర్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ తండాలో ప్రజాపాలన

నిజామాబాద్ రూరల్: మల్కాపూర్ తండాలో ఎంపీడీవో మల్లేష్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కొత్తపేటలో నిర్వహించిన తర్వాత మల్కాపూర్ తండాలో గ్రామసభ నిర్వహించి ప్రజాపాలన కార్యక్రమంలో సీఎం సందేశాన్ని వినిపించారు. ఆ తర్వాత గ్రామస్తుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనూష ప్రేమ్ నాయక్, డిప్యూటీ ఎమ్మార్వో రంజిత్, గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

- కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పొద్దుటూరి వినయ్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పొద్దుటూరి వినయ్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్, లయన్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ చెన్న రవికుమార్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి ఆయనను ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సాయిబాబా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇట్టం జీవన్, మండల ప్రెసిడెంట్ చిన్న రెడ్డి, సీనియర్ నాయకులు శెట్టిపల్లి నారాయణ, బొంబాయి మల్కన్నా తదితరులు పాల్గొన్నారు.





సిపిని కలిసిన విద్యార్థి జేఏసీ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్‌ను విద్యార్థి జేఏసీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు మైత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ షింగినేవార్‌ని కలిసి విద్యార్థి ఉద్యమకారుల కేసుల వివరాల కోసం వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 250 చదరపు అడుగుల ఇంటి స్థలంతోపాటు ఉద్యమ సమయంలో కేసుల కారణంగా ప్రభుత్వ ఉద్యోగం రాలేదని, దీంతో వయోపరిమితి దాటిపోయిందని తెలిపారు. కావున అధికారిక పెన్షన్ ప్రకటించి తెలంగాణ ఆవిర్భావం అయిన జూన్ 2న ప్రభుత్వ లాంఛనాలతో ఉద్యమ కారులను సన్మానించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. సిపి సానుకూలంగా స్పందించి అతి త్వరలో కేసుల వివరాలు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో పుప్పాల రవి, పులి జైపాల్, గంగన్ అన్వేష్, సల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువలో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మోర్తాడ్


అజసు (ఫైల్)

ఉపాధి నిమిత్తం నిర్మల్ జిల్లా నుండి మోర్తాడ్‌కు వచ్చిన అజసు (26) మృత దేహం వరద కాలువలో లభ్యమైనట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. ఐదు రోజుల నుండి అజసు కనిపించడం లేదని మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆ యువకుడి మృత దేహం మంగళవారం లభ్యమైనట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

కుటుంబీకుల ఆందోళన

మృతుడి కుటుంబీకులు మాత్రం వైద్య అధికారులు ఇబ్బందులతో కుమారుడు మృతి చెందాడని ఆరోపిస్తూ స్థానిక మోర్తాడ్ నర్సింగ్ హెూమ్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఐదు సంవత్సరాల నుండి ఆసుపత్రిలోని ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న అజసు అక్రమాలకు పాల్పడ్డాడంటూ వైద్యుడుతోబాటు వైద్యుడి భార్య తనను ఇబ్బందులకు గురి చేశారని పలుమార్లు తమ కుమారుడు తెలిపినట్లు కుటుంబీకులు తెలిపారు. స్వంతంగా మోర్తాడ్ గ్రామంలో ల్యాబ్ ప్రారంభించుకున్నప్పటికీ ఆసుపత్రిలో బిల్లులు అవకతవకలకు పాల్పడి 18 లక్షల రూపాయల వరకు ఫ్రాడింగ్ చేశాడని తమ కుమారుడిని పోలీస్ స్టేషన్‌కు సైతం పిలిపించి బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు.

మోర్తాడ్ నర్సింగ్ వైద్యుడు, వైద్యాధికారి భార్య, మెడికల్ నిర్వాహకుడు తనను ఇబ్బందులకు గురి చేసి దాడి చేయడంతోనే ఇలా జరిగి ఉంటుంది అని ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు ధర్నా చేశారు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేసి దోషులను పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

యూనిఫామ్ కుట్టే దర్జీల నుంచి సీల్డ్ కొటేషన్‌ల ఆహ్వానం

- రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లాలోని ఇందల్వాయిలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కో ఎడుకేషన్ పాఠశాలలో బాలుర, బాలికల యూనిఫామ్ కుట్టేందుకు ఆసక్తిగల దర్జీల నుంచి సీల్డ్ కొటేషన్‌లు స్వీకరిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త టి.సంపత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వ్యక్తులు లేదా సంస్థలు వచ్చే నెల 8వ లోపు ఇందల్వాయిలోని ఈఎంఆర్ఎస్ పాఠశాలలో ప్రిన్సిపల్‌కు సీల్డ్ కొటేషన్‌లు సమర్పించుకోవాలని ఆయన కోరారు. నియమ నిబంధనల అనుసారం యూనిఫామ్‌లు కుట్టివ్వాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ ద్వారా టెండర్ ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. టెండర్ ఫారంల కొరకు ఇందల్వాయి ప్రిన్సిపల్ ఫోన్ నెంబర్ 8501913274ను సంప్రదించాలని కోరారు.

ధర్మ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ సభ

నవతెలంగాణ-కంఠేశ్వర్


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఈనెల 7న బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ధర్మ టీచర్స్ యూనియన్ డిటియు ఆవిర్భావ సభకు ఉపాధ్యాయులు, మేధావులు తరలిరావాలని ఆవిర్భావ సన్నాక కమిటీ సభ్యులు జి.చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జైశ్రీరామ్ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ సన్నాక కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జనవరి 3న చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ధర్మ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ శిలాఫలకం నిజామాబాద్ జిల్లాలోని బోధన్‌లో సావిత్రిబాయి పూలే పూర్వీకుల స్వస్థలంలో శిలాఫలకం ఆవిష్కరించారు.

జనవరి 7న హైదరాబాద్‌లోని ఎస్వికే కన్వెన్షన్ హాల్ బాగ్ లిగంపల్లిలో నిర్వహించే సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, అగ్రవర్ణ ప్రజాస్వామ్యవాదులు (డిఎఫ్‌సి) ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ బోతున్నామని తెలిపారు. ఈ సభకు ఉపాధ్యాయులు, మేధావులు తరలిరావాలని కోరారు. ఆవిర్భావ సన్నాహక కమిటీ సభ్యులు పి.సుదర్శన్, కే.రాజు, జి.సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిరికొండ



ధర్పల్లి బ్రాంచ్ బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మంగళవారం సిరికొండ పోలీస్ స్టేషన్‌లో ధర్పల్లి సీఐ సైదా, సిరికొండ ఎస్సై రమేష్ చేతుల మీదుగా బ్రహ్మకుమరీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం 2024 నూతన క్యాలెండరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రజాపిత రేణుక, గంగారెడ్డి, శ్రీనివాస్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

సీఎస్సీ ఆధ్వర్యంలో లొంగన్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-జుక్కల్
మండలంలోని లొంగన్ గ్రామంలో సీఎస్సీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు సర్పంచ్ నాగలగిద్దే ఉషారాణీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సదుపటేల్ ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. క్యాన్సర్, అస్తమా, కొలెస్ట్రాల్‌తో పాటు 50 రకాల రోగాలకు సంబంధించిన వాటిని పలు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. గ్రామస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యసిబ్బంది సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు



విరాళం అందజేత

నవతెలంగాణ-పిట్లం
మండలంలోని పోతిరెడ్డిపల్లి వీరాంజనేయ స్వామి దేవస్థాన నూతన ఆలయ భూదానం నిమిత్తం అన్నారం గ్రామానికి చెందిన పాండురంగా రావు 5వేల నగదు రూపాయలు విరాళంగా అందజేయగా పురుషోత్తం రూ.5వేలు అందించారని తెలిపారు. కాగా బుడిమి గ్రామానికి చెందిన లక్ష్మణ్, మల్లూరు తాండకు చెందిన బబ్బర్, సర్పంచ్ మోతీరాం ఒక్కొక్కరు రూ.2వేలు విరాళంగా అందజేశారని ఆలయ కమిటీ అర్చకులు తేజ స్వామి తెలిపారు. అనంతరం భక్తుల నిమిత్తం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

- అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా

నవతెలంగాణ-బోధన్/రెంజల్
ప్రజా పాలన సభలలో ప్రజల ద్వారా ప్రతి దరఖాస్తును స్వీకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని 19, 21, 23 వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన సభలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు అందిస్తున్న దరఖాస్తులను ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పొరపాట్లు లేకుండా స్వీకరించాలని అధికారులకు సూచించారు. అలాగే అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.యాదిరెడ్డి ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి, వర్ని మండలం చింతకుంట, తిమ్మాపూర్, రెంజల్ మండలం బోర్గాం గ్రామాలలో జరిగిన సభలను సందర్శించి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. వీరి వెంట బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ టి.పద్మావతి, ఆర్డీఓ రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, కౌన్సిలర్లు రాధాకృష్ణ, మీరు నజీర్ అలీ, శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించాలి..

రెంజల్: ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించాలని అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు. మంగళవారం మండలంలోని సాటాపూర్ గ్రామంలోని ప్రజాపాలన కౌంటర్ల వద్ద వారికి మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీని ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద సిబ్బంది సంయమనం పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా దరఖాస్తులు నింపాలని ఆమె సూచించారు. కౌంటర్ల వద్ద ప్రజలకు తాగునీటి సౌకర్యంతో పాటు టెంట్‌ను ఏర్పాటు చేయాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట ఎంపీడీవో శంకర్, సర్పంచ్ వికార్‌పాషా, గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రజా సంక్షేమం కోసం గ్రామ గ్రామాన ప్రజాపాలన ద్వారా ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టిందని మేనూర్ సర్పంచ్ విట్టల్ గురూజీ తెలిపారు. సర్పంచ్ అధ్యక్షతన మేనూరులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని తహసీల్దార్ ఎండి ముజీబ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మందాకిని శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ మోహన్, ఆర్ఐ శంకర్, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్నూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మండలంలోని కొడిచెర గ్రామంలో నిర్వహించారు. గ్రామసభను సర్పంచ్ సంతోష్ పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో తహసీల్దార్ ఎండి ముజీబ్ గ్రామ ప్రజలకు ఆరు గ్యారెంటీల అమలు కోసం దరఖాస్తు ఫారాల అందజేత గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ సభలో ఉపసర్పంచ్ వీరభద్ర, ఎంపీటీసీ సభ్యురాలు యాదాబాయి, ఏఎంసీ చైర్మన్ సంగమేశ్వర్, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంజు, గ్రామ మాజీ సర్పంచ్‌తో పాటు ఆర్ఐ శంకర్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ..

మండలంలోని మేనూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సభ గ్రామ సర్పంచ్ విట్టల్ గురూజీ అధ్యక్షతన నిర్వహించగా గ్రామస్తుల నుంచి ప్రజా పాలన దరఖాస్తులను సర్పంచ్ ఆధ్వర్యంలో స్వీకరించారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎండి ముజీబ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దతడుగూరులో..

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామసభను మండలంలోని పెద్దతడగూర్ గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి రవిశ్వర్ గౌడ్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండావా రాజు, కొండావార్ గంగాధర్, ఈరన్న, గ్రామపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు.

రెంజల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ఎంపీడీవో శంకర్ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను సిబ్బంది ఎలాంటి దిద్దుబాట్లు, కొట్టివేతలు లేకుండా ప్రజల దరఖాస్తులను నింపి ఇవ్వాలని ఆయన సూచించారు. గ్రామసభలో ప్రజలకు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని గ్రామ కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెలుమల సునీత నరసయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్, డాక్టర్ వినయ్‌కుమార్, గ్రామ కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, జి.సాయిరెడ్డి, సురేష్, కారోబార్ అనంతరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్: మండలంలోని గోపాల్‌పేట్, తాండూర్ గ్రామ పంచాయతీల పరిధిలో మంగళవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజదాసు మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ చాలా శుభపరిమాణమని ఆయన అన్నారు. ప్రజలు అధికారుల వద్దకు పోవడం పాతపద్ధతి అని, అధికారులు ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు వంజరి సునీత, గంగామణి, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ మహేందర్‌కుమార్, ఎంపీవో శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు షాహిద్ పాషా, ఎంపీటీసీ మాధవి తదితరులు పాల్గొన్నారు.



బోధన్: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా



రెంజల్: అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్



మద్నూర్‌లో...



నాగిరెడ్డిపేట్‌లో...

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్

నవతెలంగాణ-రెంజల్
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై మండల ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్ ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన నిరుపేదలందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్, రైతు భరోసా లాంటి పథకాలను అర్హులైన వారందరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, సర్పంచ్ పార్వతి సాయిరెడ్డి, జడ్పిటిసి మేక విజయ సంతోష్, రెంజల్ సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, ఉపసర్పంచ్ ఫిరోజ్ఖాన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అజయ్, ప్రసాద్, గ్రామ కార్యదర్శి సుమన్, మాజీ సర్పంచ్ గోజా, రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బోరు తవ్వకం పనులు ప్రారంభం



బోరు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
మండలంలోని ఎర్రారం గ్రామంలో బోరు తవ్వకం పనులు మంగళవారం ప్రారంభించినట్లు జెడ్పిటిసి సభ్యుడు మనోహర్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో నీటిఎద్దడి నివారణకు వాటర్ ట్యాంక్ ఎదురుగా బోరు తవ్వకం పనులు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట సర్పంచ్ కృష్ణ, నాయకులు లక్ష్మయ్య, సాయన్న, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల వారి అక్షింతల శోభాయాత్ర



ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించిన భక్తులు

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని వీరన్నగుట్ట రామాలయ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య సీతారాముల అక్షింతల శోభాయాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీతారాముల ఆలయం నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిరివేణి శంకర్, సర్పంచ్ బైండ్ల రాజు, పెద్ద రాజు, గుంజే గంగాధర్, రాయనర్సు, దేవేందర్, రాజేందర్, అభినయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి



ఫారాలను అందజేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-మద్నూర్
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తు ఫారాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తప్పొప్పులను సరిదిద్దాలని సర్పంచ్ సురేష్ అధికారులను కోరారు. ప్రజాపాలన కార్యక్రమం మూడవ రోజు మంగళవారం మద్నూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ విట్టల్, గ్రామ కార్యదర్శి సందీప్, పంచాయతీ అధికారులు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల శబరి యాత్ర

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
మండల కేంద్రం నుంచి అయ్యప్ప దీక్ష దారులు శబరిమలైకి మంగళవారం బయలుదేరారు. గత 40 రోజుల నుంచి అయ్యప్ప మాల ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్తి కావడంతో శబరిమలైకి బయలుదేరారు. శబరిమలై బయలుదేరిన వారిలో రవి, ప్రవీణ్, కృష్ణ, శ్రావణ్, వేణుతోపాటు దీక్ష దారులు బయలుదేరి వెళ్లారు.





ప్రజాపాలన గ్రామసభలను పరిశీలిస్తున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

ప్రజాపాలన పథకాలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

నవతెలంగాణ-రెంజల్
ప్రజా పాలన పథకాలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ యాదిరెడ్డి అధికారులకు ఆదేశించారు. మంగళవారం మండలంలోని దూపల్లి, బోర్గాం గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాలను కల్పించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ఆయన అన్నారు. పథకాల గురించి సంపూర్ణ అవగాహన కలిగిస్తే నిరుపేదలు ఆ పథకాలను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రామచందర్, వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, హాస్టల్ వార్డెన్ శ్రీకాంత్, ఏపీఎం భాస్కర్, పిఆర్ఏఈ వినయ్ కుమార్, గ్రామ కార్యదర్శి సిహెచ్ సాయి, వ్యవసాయ విస్తీర్ణ అధికారిని కవిత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సందర్శించిన జడ్పీ సీఈవో



మాట్లాడుతున్న జడ్పీ సీఈవో సాయగౌడ్

నవతెలంగాణ-పిట్లం
ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అన్నారం (కలాన్) గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పరిషత్ సీఈవో సాయగౌడ్ సందర్శించి లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభయహస్తంలో పొందుపరిచిన ఆరుగ్యారెంటీ పథకాలను కావలసిన విధంగా దరఖాస్తులో సూచించాలన్నారు. రైతుబంధు, పెన్షన్స్ లబ్ధిపొందుతున్న వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోకూడదని అన్నారు. ప్రతి ఇంటికి ఒకే దరఖాస్తు ఫారంలో కుటుంబ వివరాలన్నీ క్రోడీకరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సర్పంచ్ కాశీరాం, సెక్రటరీ సమద్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో కొత్త సంవత్సరం వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-లింగంపేట్
మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల సజ్జన్‌పల్లిలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామోదర్ మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులు మంచి ఆలోచన ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కష్టపడి సాధించుకోవాలనే మనస్తత్వాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బన్సీ, పద్మ, జాకిర్, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన పాఠశాలను నిర్మిస్తా

- పేదలందరూ ఉన్నత చదువులు చదవాలి
- ప్రముఖ పారిశ్రామకవేత్త తిమ్మయ్యగారి వేణుగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-కామారెడ్డి
తాను నూతన పాఠశాలను నిర్మిస్తానని, పేదలందరూ ఉన్నత చదువులు చదవాలని ప్రముఖ పారిశ్రామకవేత్త తిమ్మయ్యగారి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రముఖ వ్యాపారవేత తిమ్మయ్యగారి వేణుగోపాల్‌రెడ్డి సందర్శించారు. ఆ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మించి పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడానికి కృషి చేస్తానని ఆయన గ్రామస్తులకు తెలిపారు. తక్షణమే పనులు చేపడతానని ఉపాధ్యాయ బృందానికి, గ్రామపెద్దలకు, ప్రజలకు హామీనిచ్చారు. తమ గ్రామంలో పాఠశాల నిర్మాణానికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ముందుకు వచ్చిన తిమ్మయ్యగారి వేణుగోపాల్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో దోమకొండ జెడ్పిటిసి తిరుమల్‌గౌడ్, సర్పంచ్ అలవాల రేవతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకన్నగారి శ్రీనివాస్‌గౌడ్, చింతకుంట రాకేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాత సత్యనారాయణ, రంజిత్‌రెడ్డి, రాజు, నరసింహులు, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు యువజన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వాలి

- డాక్టర్ వుప్పునూతల మురళీధర్‌గౌడ్



మాట్లాడుతున్న మురళీధర్‌గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి
తనకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేయడానికి బీజేపీ నుంచి అవకాశమిస్తే అత్యధిక మెజార్టీతో గెలుస్తానని డాక్టర్ ఉప్పునూతల మురళీధర్ గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా బిజెపిలో కొనసాగుతున్నానని తెలిపారు. ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బీజేపీలోనే కొనసాగుతూ వచ్చానన్నారు. బిజెపిలో 1980 నుంచి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ శాఖల్లో పనిచేశానని తెలిపారు. వివిధ ఉద్యమాల్లో పాల్గొన్నానని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీలం చిన్న రాజులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మ బాలకిషన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడెం శ్రీకాంత్, మండలాధ్యక్షులు కృష్ణాజీగారి ప్రదీప్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రమేష్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పేర రమేష్, కుసుమ సురేష్, శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ మినిస్టర్‌ను కలిసిన మాజీ సర్పంచ్



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ విట్టల్‌రెడ్డి తన నివాసంలో మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ విట్టల్‌రెడ్డి మాట్లాడుతూ.. నాగిరెడ్డిపేట్ మండలంలో గల ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజలకు కావాల్సిన వైద్యం సక్రమంగా అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

నలుగురు విద్యార్థులకు ఉపకార వేతనం అందజేత

నవతెలంగాణ-గాంధారి
మండలంలోని పోతాంగల్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి పదవ తరగతి చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, విద్యార్థినీలు దివ్య, భావన, నిశిత, సాత్వికకు రూ.5వేల చొప్పున కెనరా బ్యాంకు సంస్థ సిఎస్ఆర్ (కార్పొరేట్ ఆఫ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల నుంచి ఉపకార వేతనం మంజూరు అయినట్టు మేనేజర్ సాయినాథ్ తెలిపారు. మంజూరైన ఉపకార వేతనాలను మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రంగారావు, సర్పంచ్ వడ్ల బాలరాజ్ ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు తెలిపారు. పై చదువుల కోసం వాటిని ఉపయోగించుకోవాలని మేనేజర్ సూచించారు. నిరుపేదలకు బ్యాంకు సంస్థలు ఉపకార వేతనాలు మంజూరు కావడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ రవి, ఉపాధ్యాయులు లక్ష్మణ్ రాథోడ్, సత్యనారాయణ, ప్రదీప్ గ్రామస్థులు సాయిరాం, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ రమేష్‌కు సన్మానం



నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జి. రమేష్‌ని కాంగ్రెస్ మండల నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో దేగం సురేష్, అసద్ బిన్ అమెర్, సలాం బిన్ అహ్మద్, రాజ్ కుమార్, ప్రసాద్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజన ఉత్సవాలకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈ నెల 12 నుండి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే 27వ జాతీయ యువజన ఉత్సవాలకు తెలంగాణ యూనివర్సిటీ పరిధి నుండి టి. శరణ్య (నిశిత కళాశాల) వి. రేవంత్ చారి (గిరిరాజ్ కళాశాల) లు ఎంపికైనట్టు తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫేసర్ రవీందర్ రెడ్డి తెలిపారు.వీరు మిగిలిన యూనివర్సిటీ లతో కలిపి తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు. ఈ యువజన ఉత్సవాలలో ప్రధానంగా వివిధ సంస్కృతుల కళా ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. వీరిని రిజిస్ట్రార్ ప్రొఫెసర్.యం. యాదిగిరి అభినందించారు.

రాజ్యాంగ విలువలు, వాటి రక్షణపై అవగాహన



నర్రారామారావును సన్మానిస్తున్న రోటరీ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యాంగం విలువలు వాటి రక్షణపై స్థానిక విద్య హైస్కూల్లో మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా వక్త జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రిటైర్డ్ హెడ్మాస్టర్ నర్రా రామారావు హాజరై రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించి ప్రశ్నించే తత్వం నేర్పరచుకోవాలని సూచించారు. రాజ్యాంగ విలువలకు ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకొని దేశ భవిష్యత్తుకు తోడ్పడే విధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు గోపీ కృష్ణ, కార్యదర్శి పట్వారీ తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ , ప్రాజెక్ట్ ఛైర్మన్ స్ ప్రవీణ్ పవార్, సభ్యులు వినాయక్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు నర్సింలు, ప్రమోద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లాలన వృద్ధాశ్రమాన్ని సందర్శించిన క్షత్రియ పాఠశాల విద్యార్థులు



వృద్ధులతో విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ క్షత్రియ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు మంగళవారం అంకాపూర్‌లోగల లాలన వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆశ్రమంలోని వృద్ధులను ఆత్మీయంగా పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మనోధైర్యాన్నిచ్చారు. వారి జీవితానుభవాలను అడిగి తెలుసుకున్నారు. మీకు మేము, సమాజం తోడుగా ఉంటుందని వృద్ధులతో అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు తాము కూడబెట్టుకున్న డబ్బునుపయోగించి ఆశ్రమంలోని వృద్ధులకు ఒక పూట అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల విద్యార్థులలో సేవాభావం ఏర్పడుతుందని అన్నారు. అందుకే, క్షత్రియ పాఠశాల చదువుతో పాటు సంస్కారాన్ని అందిస్తుందని శ్రీ స్వామిగారు అన్నారు . ఉన్నత విద్య, పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని తమ విద్యార్థులు భవిష్యత్తులో పొందుతారని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో తరగతి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు.

గణేష్ నగర్ కాలనీని పరిశీలించిన ఎమ్మెల్యే



కాలనీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ పార్కుకు ఆనుకుని ఉన్న గణేష్ నగర్ కాలనీ 10 శాతం లేఔట్ భూమిని కాలనీవాసుల కోరిక మేరకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పరిశీలించారు. చెత్తాచెదారంను తొలగించి కాలనీవాసుల సౌకర్యార్థం పార్కుగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కంచెట్టి గంగాధర్, యామాద్రి భాస్కర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణిని అభినందించిన ఎమ్మెల్యే..

పట్టణంలోని మినీ స్టేడియంలో మంగళవారం జాతీయస్థాయిలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారిణి ఆదితిని ఎమ్మెల్యే సన్మానించారు. గత డిసెంబర్ 4, 5,6 తేదీల్లో 70వ ఇంటర్ డిస్టిక్ ఉమెన్స్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంటులో చక్కని ప్రతిభ చూయించి జిల్లా క్రీడాకారిణి అదితి జాతీయస్థాయిలో ఎంపికయ్యారు. జాతీయ క్రీడలు గత డిసెంబర్ నెలలో పంజాబ్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ వైస్ ప్రెసిడెంట్ కే.గంగాధర్ పిడి రాజ్‌కుమార్, పేట జనరల్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్, హెచ్ఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధన్‌పాల్‌ను సన్మానించిన జేపీ నడ్డ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఢిల్లీలో మంగళవారం జరిగిన సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డాను కలిశారు. అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించినందుకు ధన్‌పాల్‌ను జగత్ ప్రకాష్ నడ్డా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న నడ్డ

విద్యారంగ పరిరక్షణకు
12న చలో పార్లమెంట్

- ఎస్ఎఫ్ఐ పిలుపు
- 16విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన
- విద్యార్థులందరూ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న యూనివర్శిటీ అధ్యక్షులు ప్రసాద్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దేశంలో విద్యారంగ పరిరక్షణ కోసం ఈనెల 12న చలో పార్లమెంట్ చేపట్టనున్నట్టు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు ప్రసాద్ తెలిపారు. మంగళవారం తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, పాఠ్య పుస్తకాల్లో మతోన్మాద భావజాలాన్ని జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయీ కరిస్తోందని విమర్శించారు. జాతీయ ఉద్యమ నాయకుల - చరిత్రను తొలగించి, జాతీయ ఉద్యమంతో సంబంధంలేని హెగ్డేవార్, సావర్కర్ చరిత్రను పొందుపరిస్తున్నారని మండిపడ్డారు. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా ఉన్న 16 విద్యార్థి సంఘాలతో కలిసి ఆందోళనకు సిద్ధమవుతున్నామన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తే కనీస నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ యూనివర్శిటీలను నీరుగా ర్చేందుకు కుట్ర పన్నుతు న్నారని, నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బడా, బహుళ జాతి కంపెనీల ప్రైవేటు యూనివర్శిటీలను ఆహ్వానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు సరిపడా నిధులు కేటాయించాలన్నారు. జనవరి 12న జరిగే చలో పార్ల మెంట్‌కు విద్యార్థు లందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు దినేష్, చిత్రు, కమిటీ సభ్యులు నవీన్, అశోక్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



ఆర్థికసాయం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పిఆర్టియు టిఎస్ పనిచేస్తుందని జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి మోహన్ రెడ్డి అన్నారు. గత నెలలో మరణించిన బషీరాబాద్ ఎస్సీ వాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అయుబ్ అహమ్మద్ కుటుంబ సభ్యులకు వారి స్వగృహం చౌట్ పల్లిలో రూ.లక్ష ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏదేని కారణం చేత మరణం చెందిన ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పం, వారి కుటుంబాలకు చేయుతనిచ్చే సంఘం పిఆర్టియు టిఎస్ అని తెలిపారు. క్రియాశీల సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయులు అకాల మరణం చెందితే వారి కుటుంబాలకు చేయూతనివ్వడానికి సంఘ పక్షాన ఇన్సూరెన్స్ రూపంలో రూ. లక్ష అందించాలనే రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు సంఘ బషీరాబాద్ ఎస్సీ వాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అయుబ్ అహమ్మద్ కుటుంబ సభ్యులకు వారి స్వగృహం చౌట్ పల్లిలో రూ. లక్ష ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఇల్తేపు శంకర్ తెలిపారు. మండల అధ్యక్షులు పొద్దుటూరి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అంజాద్ సుల్తాన్, మండల విద్యాధికారి ఆంధ్రయ్య, ఆర్మూర్ డివిజన్ ఇంఛార్జి లక్ష్మణ్ పటేల్, నిజామాబాద్ డివిజన్ ఇంఛార్జి ప్రవీణ్ రెడ్డి, జిల్లా సమాచార కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, వేల్పూరు మండల అధ్యక్షులు అంకం నరేష్, మోర్తాడ్ మండల అధ్యక్షులు మగ్గిది ప్రవీణ్, భీంగల్ మండల అధ్యక్షులు మేకల వాసుదేవ, సంఘనాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆసుపత్రి భూమిని కాపాడాలి

- ఎంపీపీ సంగెం శ్రీనివాస్

నవతెలంగాణ-నవీపేట్



మాట్లాడుతున్న ఎంపీపీ సంగెం శ్రీనివాస్

ప్రభుత్వ ఆసుపత్రి భూమిని భూకబ్జాల నుండి కాపాడాలని ఎంపీపీ సంగెం శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని క్లస్టర్ ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి డెవలప్మెంట్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంగెం శ్రీనివాస్ మాట్లాడుతూ .. ఆసుపత్రి భూమిని భూ కబ్జాదారుల నుండి కాపాడాలని అందుకు గ్రామ అభివృద్ధి కమిటీల సహకారంతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కంచే వేసేందుకు నిధులను మంజూరు చేసుకుందామని సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి నిధులు కంచె నిర్మాణానికి ఖర్చు చేస్తే ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందుకే ఎమ్మెల్యే ద్వారా ప్రత్యేక నిధుల కేటాయింపుకు కృషి చేద్దామని అన్నారు. అలాగే స్టాఫ్ నర్సుల కొరత సైతం ఉందని జిల్లా పరిషత్ సమావేశంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం రోగులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ అంజన, మలేరియా జిల్లా అధికారి తుకారం నాయక్, ఎంపిటిసి మీనా నవీన్ రాజ్, రాధా, సతీష్, వైద్యులు కావ్య, కిషన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గదుల ప్రారంభానికి మంత్రి రాక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మాట్లాడుతున్న పైపుల రాజారెడ్డి

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అదనంగా దాతల సహకారంతో నిర్మించిన 20 గదుల ప్రారంభానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఈ నెల 4న రానున్నట్లు పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేసిన గడ్డం పైపుల రాజారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే డా భూపతి రెడ్డి, ఆర్మూర్, బోధన్ ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జెడ్‌పి చెర్మెన్ దాదన్నగారి విఠల్ రావు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ చిత్ర. మిశ్రా రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కం బాలకిషన్, ఎంపీటీసీ గడ్డం రూపాల గంగారెడ్డి.ఉమా మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ రిజిస్టార్ కార్యాలయం ముట్టడి



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ముట్టడించారు. యూనివర్సిటీలో తరగతులను బహిష్కరించి పారిపలన భవనం లోని రిజిస్ట్రార్ కార్యాలయానికి తరలివచ్చారు. యూనివర్సిటీ సమస్యలను రిజిస్ట్రార్ కార్యాలయంలో వినిపించారు. తెలంగాణ యూనివర్సిటీ సమస్యలకు నిలయంగా మారిందని, ఉన్నతాధికారులు యూనివర్సిటీని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని విద్యార్థులు ఆరోపించారు. విద్యార్థుల డిమాండ్స్ విన్న రిజిస్ట్రార్, అధికారులు అన్ని డిమాండ్లను త్వరగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. హామీలు నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బచ్చన బోయిన శివ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు, నాయకులు సాయి కృష్ణ, ప్రమోద్, అమృత్ చారి,సింహాద్రి, సాయికుమార్,నరేష్, సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈసీ నిర్ణయాలు వెంటనే అమలు చేసి అవినీతి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. విధులు సరిగా నిర్వహించని అధికారులు, సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. హాస్టల్ సమస్యల పరిష్కరించాలని, మంచిగా వంట చేసే కుక్స్ నియమించాలని, విద్యార్థులకు లైబ్రరీలో మరియు హాస్టల్లో వైఫై సౌకర్యం కల్పించాలని అన్నారు. స్పోర్ట్స్, గ్రౌండ్ సమస్యలు పరిష్కరించాలని, స్పోర్ట్స్ కి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, యూనివర్సిటీలో బాలికలకు నూతన హాస్టల్, ఆడిటోరియంను నిర్మించాలని తెలిపారు. హాస్టల్లో జిమ్ము సౌకర్యం స్టడీ చైర్స్, రీడింగ్ రూములను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ప్లేస్మెంట్ సౌకర్యం కల్పించాలని, యూనివర్సిటీలో ప్రతి డిపార్ట్మెంట్లలో ఉన్న ల్యాబ్‌లను మెరుగుపరిచి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. హెల్త్ కేర్‌ను 24 గంటలు విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, మెడికల్ స్టాఫ్‌ను నియమించాలని, నూతన అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, యూనివర్సిటీలోని టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని తెలిపారు.

ఎన్ఎస్ఎస్ జాతీయ సాహస శిబిరంలో టీయూ విద్యార్థులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



జాతీయ ఎన్ఎస్ఎస్ శిబిరానికి వెళ్తున్న విద్యార్థులు

ఈనెల 3 నుండి 12 వరకు ధర్మశాల హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ సాహస శిక్షణా శిబిరంలో పాల్గొనడానికి తెలంగాణ యూనివర్సిటీ, అనుబంధ కళాశా లలకు చెందిన పదిమంది విద్యా ర్థులు మంగళవారం బయలు దేరినట్లు తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్. రవీందర్ రెడ్డి తెలిపారు. శిక్షణ శిబిరంలో తెలంగాణ యూనివర్సిటీ నుండి సురేష్, వినోద్, ఎల్.సంతోష్, టి. రాజేశ్వరి, ఎన్ దీపిక (జీజి కాలేజ్), ఎస్ భార్గవి. ఎన్.విజ్ఞాన(ట్రైబల్ వెల్ఫేర్), జీ రక్షిత (మంజీరా కాలేజీ), కె రవితేజ (సిఎస్ఐ) ఎండి సమర్ అహ్మద్ (గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఎల్లారెడ్డి) పాల్గొంటున్నారు. కంటింజెంట్ లీడర్‌గా డాక్టర్ శారద, (గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కామారెడ్డి) వ్యవహరిస్తారు. వీరు అటల్ బిహార్ వాజపేయి పర్వతారోహణ శిక్షణ శిబిరంలో రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్, స్కేయింగ్, వాటర్ స్పోర్ట్ వంటి అంశాలలో శిక్షణ పొందుతారు.శిబిరంలో హాజరైన విద్యార్థులు ప్రతిరోజు జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.శిబిరానికి వెళ్లిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యం.యాదగిరి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలి

- పిడిఎస్‌యూ డిమాండ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ కి రెగ్యులర్ వైస్ ఛాన్సలర్‌ను నియమించి యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీకి ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఇప్పటి వరకు యూనివర్సిటీ కి రాలేదని,రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ లేనందున యూనివర్సిటీ లో రోజు రోజుకు సమస్యలు పేరుకుపోతున్నాయని అన్నారు. గర్ల్స్‌కి మరొక హాస్టల్,హెల్త్ కేర్ సమస్యలు, స్పోర్ట్స్ సమస్యలు పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ఎల్ఎల్‌బి, ఎల్ఎల్‌యం సీట్లను భర్తీ చేసేందుకు యూనివర్సిటీ అధికారులు చర్యలు చేపట్టాలని, పెంచిన ఎగ్జామ్ ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, అక్షయ్, మోహిత్, హన్మాండ్లు, రాకేష్, అఖిల్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, యాచకులకు అన్నదానం

- దాచిపెట్టుకున్న డబ్బుతో అన్నం పెట్టి మానవత్వాన్ని చాటుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-భీంగల్

అన్నదానం, మహాదానం... అని తెలుసుకున్న చిన్నారులు అంకం జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచకులు, వృద్ధులకు అన్నదానం చేశారు. భీంగల్ మండలానికి చెందిన ఆక్స్‌ఫర్డ్ స్కూల్ కి చెందిన ఈచిన్నారులు రూపాయి, రూపాయి దాచి పెట్టుకున్న దాంట్లో భీంగల్, ఆర్మూర్ , నిజామాబాద్ చుట్టుపక్కల రోడ్డు పైన ఉండే యాచకులకు, వృద్ధులకు అన్నదానం, నీళ్ల ప్యాకెట్స్ మరియు చలికి వణుకుతున్న వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. వయసు చిన్నది అయినా ఆలోచనల విధానంలో చాలా గొప్పగా నిర్ణయం తీసుకొని తమ వంతుగా సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.



దుప్పట్లు అందజేస్తున్న విద్యార్థులు

విద్యార్థుల భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులు : మేయర్ నీతు కిరణ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

విద్యార్థులు భవిష్యత్తు కోసం నిత్యం పాటు పడేది ఉపాధ్యాయులు అని,వారి హక్కుల కోసం పోరాడే సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ అని నగర మేయర్ నీతు కిరణ్ కొనియాడారు. నిజామాబాద్ అర్బన్ క్యాలెండర్‌ను నగర మేయర్ నీతు కిరణ్ మంగళవారం ఆవిష్కరించారు. విద్యార్థుల మేలు కోసం నిత్యం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధర్మేందర్,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ (వాసు),జిల్లా ఆర్థిక కార్యదర్శి అఫ్జల్ బెగ్,జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్ అర్బన్ అధ్యక్షులు సనఉద్దీన్, సురేందర్, అజర్,ముజాహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ క్రీడలకు మైదానం పరిశీలన



నవతెలంగాణ-రామారెడ్డి

జాతీయ కబడ్డీ క్రీడా పోటీల కోసం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానాన్ని రాష్ట్ర పాఠశాల క్రీడల ఫెడరేషన్ సెక్రటరీ రామ్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న కబడ్డీ క్రీడా పోటీలకు మైదానాన్ని పరిశీలించి, స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

దరఖాస్తులు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలి

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



నవతెలంగాణ-రామారెడ్డి

ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ప్రజలు దరఖాస్తులు చేసుకుంటున్న దరఖాస్తు పత్రాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలపై ఎలాంటి దరఖాస్తులు ఇచ్చినా స్థానిక అధికారులు స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సవితరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నా రెడ్డి రాజిరెడ్డి, గొల్లపల్లి కిషన్ యాదవ్ తదితరులున్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లోనూ
రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

- పూల బొకేలకు బదులు నోటు పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు అందజేస్తూ శుభాకాంక్షలు తెలపాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కలెక్టర్‌కు అభినందనలు తెలుపుతున్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పూల బొకేలకు బదులుగా నోటు పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు అందజేస్తూ శుభాకాంక్షలు తెలపాలని, జిల్లా అధికారులను అభినందిస్తూ, ఈ వాటిని వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు అందజేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్‌తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించుటలో అధికారుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. త్వరలో రాబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. నూతన సంవత్సరంలో జిల్లా అన్ని రంగాలలో మరింత పురోభివృద్ధి సాధించుటలో తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. అర్హులైన పేదలకు అభయహస్తం ఆరు గ్యారంటీలు అందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, తమ శాఖల అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయికి చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు మరింత విస్తరించడానికి సంస్థలో ప్రతి అధికారి సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రక్తనిధి కొరతతో చాలా ఇబ్బంది పడవలసి వస్తున్నదని, గర్భిణీ స్త్రీలు, ప్రమాదాలబారిన పడుతున్న వారికి సుమారు నెలకు వంద యూనిట్లకుపైగా రక్తం అవసరమవుతున్నదని అన్నారు. రక్తదానం చేస్తే మరో ప్రాణాన్ని కాపాడవచ్చని, వివిధ శాఖల ఉద్యోగులు ప్రతి నెల రక్తదానం చేసేలా క్యాలెండర్ రూపొందించుటకు త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు. సమావేశంలో జిల్లా అధికారులు సాయన్న, సాయగౌడ్, రాజారామ్, షార్ఫ్ యాదవ్, భాగ్యలక్ష్మి, దయానంద్, సాయిబాబా, సింహరావు, బావయ్య, రాజు, శ్రీధర్, మల్లికార్జున్ బాబు, శ్రీనివాస్, భార్గవ్, వరదా రెడ్డి, దామోదర్ రెడ్డి, రాజన్న తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన బాగయ్య



నవతెలంగాణ-సదాశివనగర్

మాజీమంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈయన వెంట డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్పించిన అధికారులు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని మంగళూరు గేటు వద్ద ఇటుక బట్టీలో పనిచేయడానికి వచ్చిన వలస కూలీల పిల్లలను గుర్తించి ఆ పిల్లలను మంగుళూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా సిఆర్‌పి వరలక్ష్మి మాట్లాడుతూ.. ఇటుక బట్టి నిర్వహిస్తున్న యజ్మామానంతో వారు మాట్లాడుతూ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపాలని ఆమె సూచించారు. మొత్తం ఐదు మంది పిల్లలను పాఠశాలలో చేర్పించామని, అలాగే నర్సింగ్‌రావుపల్లిలో కూడా ఓఎస్‌సి సర్వే నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో మంగళూరు పాఠశాల హెచ్‌ఎం యశ్వంత్, అలాగే ఐఈఆర్‌పీ చిన్నసాయిలు తదితరులు పాల్గొన్నారు.

బైరి నరేష్, అంబేద్కర్ వాదులపై మతతత్వవాదుల దాడిని ఖండిస్తున్నాం

- మూఢనమ్మకాల నిర్మూలన సంఘం కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ పేరుమండ్ల బుల్లెట్ చక్రవర్తి

నవతెలంగాణ-కామారెడ్డి

ములుగు జిల్లా ఏటూరు నాగారం గ్రామంలో స్థానిక అంబేద్కరిస్టులు, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం నిర్వహించ తలపెట్టిన విజయ్ దివాస్ కార్యక్రమాన్ని స్థానిక మతవాదులు, బిజెపి నాయకులు అయ్యప్ప స్వామిమాలలో ఉన్న అమాయక భక్తులను రెచ్చగొట్టి సభను జరగకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ పేరుమండ్ల బుల్లెట్ చక్రవర్తి పేర్కొన్నారు. స్వామి మాలలో ఉన్నవారు విజయ్ దివాస్ నిర్వాహకులను బూతులు తిడుతూ కుర్చీలను చిందర వందర చేయడం దౌర్జన్యం అవుతుందనీ, "మద్యం, మత్తు పదార్థాలు, మూఢనమ్మకాలు వీడుదాం-శాస్త్రీయంగా జీవిద్దాం" అనే మంచి ఉద్దేశంతో అంతర్గతంగా, ప్రజాస్వామ్య యుతంగా శాంతియుతంగా జరుగుతున్న ఆ కార్యక్రమాన్ని కేవలం రాజకీయ దురుద్దేశంతో అడ్డుకోవడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-రెంజల్

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతిచెందాడు. ఎస్సై ఉదయ్ కుమార్ వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అగ్గు శంకర్ (47) తాగుడుకు బానిసయ్యాడు. కూలీ పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో నిత్యం మద్యం సేవించేవాడు. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం మరణించాడు. ఆయన భార్య అగ్గు పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామ శివారులో అక్రమంగా ట్రాక్టర్‌పై ఇసుక రవాణా చేస్తుండగా ఎస్ఐ ఉదయ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడంతో పాటు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండలం నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

ప్రజలు ఆందోళన చెందొద్దు

- అన్ని వార్డుల్లో ప్రజాపాలన దరఖాస్తులు అందుబాటులో ఉంచాం
- జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్
- ప్రజాపాలన తీరు పరిశీలన



ప్రజాపాలనను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజాపాలన దరఖాస్తులను అన్ని వార్డులలో పుష్కలంగా అందుబాటులో ఉంచామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. ప్రజాపాలన నాల్గవ రోజైన మంగళవారం కామారెడ్డి పట్టణంలోని 44, 45 వార్డులలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లు, దరఖాస్తు ఫారాలు నింపేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు, కౌంటర్ల వద్ద ఉన్న దరఖాస్తులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీరు, టెంట్, కుర్చీల వంటి సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు అందజేస్తున్న దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. పట్టణంలోని కుటుంబాలకు అనుగుణంగా కలర్‌లో ముద్రించిన దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. కుటుంబ యజమాని రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు చూయించి ఉచితంగా దరఖాస్తు ఫారం పొంది వాలంటీర్లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఫారం పూరించి కుటుంబం నుంచి అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు ఫారం ఇస్తే సరిపోతుందని అన్నారు.

ఏ పథకాలకు లబ్ది కావాలో ఆయా పథకాలకు టిక్ మార్కు చేయాలని, రేషన్ కార్డు లేకుంటే లేదని, కొత్తది కావాలని, రేషన్ కార్డులో కొత్తగా సభ్యుని పేరు చేర్చాలంటే కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్కన నూతన సభ్యుడు అని నమోదు చేయాలని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. అనివార్య కారాణా లవల్ల ఈ రోజు దరఖాస్తు చేసుకోలేని వారు లబ్ది చేకూరదేమో నని భయపడ వలసిన అవసరం లేదని, ఈ నెల 6లోగా మున్సిపల్ కార్యాలయంలో అందజేయవచ్చని అన్నారు. ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారనే వివరాల గురించి అధికారులను ఆరా తీశారు. వార్డుసభల ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తులను గ్రామ పంచాయతీల వారీగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. గత డిసెంబర్ 28 నుంచి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీల ప్రజాపాలన కార్యక్రమానికి జిల్లా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని తెలిపారు. డిసెంబర్ 30న నాటికి మూడు రోజులలో 1,07,262 దరఖాస్తులు వచ్చాయని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్ అందజేత



విద్యార్థులకు మెడల్స్ అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేట్ మండల పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గణితమేళలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మంగళవారం కామారెడ్డి పట్టణానికి చెందిన మీనాక్షి దుకాణ యజమాని, వెంకటేశం విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మోతే ఉన్నత పాఠశాలలో దేవి హాస్పిటల్ కామారెడ్డి వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం ఉచితంగా వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. కామారెడ్డి దేవి హాస్పిటల్ వారి దాతృత్వ సౌజన్యంతో సుమారు రూ.14,300 విలువ గల స్టీల్ వాటర్ బాటిళ్లను 130 మంది విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతేలో విద్యార్థులకు అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందించిన దేవి ఆస్పత్రి యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారిని అభినందించారు. కార్యక్రమంలో హాస్పిటల్ ప్రతినిధులు, చిలుమకూరుకృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ



గాంధారి : కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-విలేకరుల బృందం

బోధన్ : ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు బోధన్, సాలూర మండలాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం బోధన్ మండలంలోని బర్దిపూర్, ఎరాజ్‌పల్లి, హంగర్గ, కొప్పర్గ, సాలూర మండలం ఖాజాపూర్, కుమ్మన్ పల్లి గ్రామాలలో అధికారులు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎరాజ్‌పల్లి గ్రామంలో తహసీల్దార్ గంగాధర్ మాట్లాడుతూ.. ప్రజలు వారికి కావలసిన సమస్యలపై దరఖాస్తులో రాసి ఇవ్వాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను, దరఖాస్తులను ప్రతిరోజు స్వీకరిస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ప్రత్యేక అధికారి అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధారి : మండలంలోని తిప్పారం తండా, తిప్పారం గ్రామంలో మంగళవారం అభయహస్తం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ కుమార్, సర్పంచ్ సుందరి బాయి, బిషన్ నాయక్, ఉప సర్పంచ్ గంగారాం, తిప్పారం సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ సభ్యురాలు గంగామణి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ, ఆశ, విద్యుత్ శాఖ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని బుధవారం అభయ హస్తం గ్యారెంటీ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలనను మంగళవారం నిర్వహించారు. మోడేగాం గ్రామంలో తహసీల్దార్ ఆర్.హిమబిందు, లింగంపల్లి గ్రామంలో ఎంపిడిఓ లక్ష్మీ దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎం.పి.పి గైని అనుసూయ, ప్రత్యేక అధికారి రమేష్, సర్పంచ్‌లు తిరుమవ్వ, గుండెల్లి సాయిశంకర్, లలితబాయ్, ఎంపిటిసి సుజాత, సింగిల్‌విండో వైస్ చైర్మన్ కుంట శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిఓ సురేందర్‌రెడ్డి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్టు మండల అభివృద్ధి అధికారి మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. మండలంలోని శెట్పల్లి, పర్మల్ల, సజ్జన్‌పల్లి గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచులు పద్మ గంగారెడ్డి, పుట్టి పోచయ్య, ఐకేపీ శ్రీనివాస్, కార్యదర్శులు సిబ్బంది తదితరులున్నారు.

ప్రజా పాలనకు స్పందన

మద్నూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, గ్రామసభల్లో పాల్గొని పెద్దఎత్తున దరఖాస్తులు అందజేస్తున్నారని మద్నూర్ మండల తహసీల్దార్ ఎండి ముజీబ్ తెలిపారు. మంగళవారం మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోడిచర గ్రామంలో 628 దరఖాస్తులు వచ్చినట్టు వివరించారు. అదేవిధంగా మేనూరు గ్రామసభలో 519 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా గ్రామ కార్యదర్శులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

సేవతోనే మానవ జీవితానికి సార్థకత



అన్నదానంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

సేవతోనే మానవ జీవితానికి సార్థకత ఉంటుందని పలువురు అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానాన్ని కామారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు కస్వ లలిత వెంకటేశం, పప్పుల రాజేందర్ శ్రావణి దంపతులు చేపట్టారు. అన్నదాతలకు కల్కి ఆలయ సేవాసమితి సభ్యులు సన్మానం చేశారు. సేవతోనే మానవ జీవితానికి సార్థకత వస్తుందని, ప్రతి ఒక్కరూ సేవా తత్పరతను పెంపొందించుకోవాలని, ప్రతి మంగళవారం అన్నదానానికి పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్న భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. సేవ చేయడానికి డబ్బు ఒక్కటే అవసరం లేదని మంచి మనసుంటే డబ్బుతో సంబంధం లేని ఎన్నో సేవా కార్యక్రమాలను చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్, ఎర్రం విజయ్, డాక్టర్ బాలు, కొమిరిశెట్టి దిగంబర్, పార్శి శ్రీనివాస్, సిద్ధంశెట్టి శ్రీనివాస్, ఎర్రం చంద్రకళ, పబ్బ జ్యోతి, పార్శి మంజుల, పవన, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

రామ జన్మభూమి నుంచి మండల కేంద్రానికి అక్షింతలు

- శోభయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామస్తులు మంగళవారం అంగరంగ వైభవంగా గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. అయోధ్యలో నిర్మాణం జరుగుతున్న శ్రీరాముని దివ్య భవ్య మందిర ప్రారంభోత్సవం జనవరి 22న జరగనున్న నేపథ్యంలో అయోధ్య నుంచి పిట్లం గ్రామానికి చేరుకున్న అక్షింతలు శ్రీరామ సేవకుల ద్వారా పెద్దకొడప్‌గల్ మండల కేంద్రానికి చేర్చారు. హనుమాన్ ఆలయం వరకు అక్షింతలను చేర్చామని ఇక్కడి నుంచి మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి ప్రతి గడపకు ఈ అక్షింతలను పంపిణీ చేస్తామని శ్రీరామ సేవాసమితి సభ్యులు, ఆంజనేయ స్వాములు తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు, బజరంగ్దళ్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ, వివిధ హిందూ ధార్మిక సంస్థలు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బీజేపి సీనియర్ నాయకులు, జాతీయ సెన్సార్ బోర్డు మెంబర్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 6 గ్యారంటీ పథకాలు అమలుతో పాటు అభివృద్ధి పథంలోకి వెళ్తున్నందున బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, కుర్మ సురేందర్, బొంపల్లి ప్రవీణ్ తెలిపారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, ఊరుదొండ రవి, అంతంపల్లి సుధాకర్‌రెడ్డి, భీంరెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.